పథకాలకు ఆకర్షితులయ్యే చేరికలు

జగిత్యాల : కండువా కప్పి పార్టీలో ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్

రాయికల్ : ఇటిక్యాలలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సంజయ్ కుమార్

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

జగిత్యాల, నవంబర్ 14: ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 17వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఉత్తమ్ ఆధ్వర్యంలో 50 మంది నాయకులు, మహిళలు పార్టీలో చేరగా వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దావ సురేశ్, కౌన్సిలర్లు కోరె గంగమల్లు, కూతురు రాజేశ్, కూసరి అనిల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దండారీ వేడుకలకు హాజరు

రాయికల్, నవంబర్ 14: ఆదివాసీ, గిరిజనులకు బీఆర్ఎస్ సర్కార్ అండగా నిలిచిందని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామంలో దీపావళి వేడుకల్లో భాగంగా జరిగిన దండారీ(గుస్సాడి) ఉత్సవాల్లో సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజనుల సంప్రదాయాల ప్రకారంగా సంజయ్ కుమార్‌కు స్వాగతం పలికారు. ఆదివాసీ దేవతలకు సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇటిక్యాల గ్రామంలోని యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి-సురేందర్‌నాయక్, జడ్పీటీసీ అశ్విని జాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సర్పంచ్ ఆత్రం విజయ బీర్సాబ్, ఎంపీటీసీ పెంద్రం కవిత -శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ మల్లేశ్, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధికార ప్రతినిధి హరీశ్ రావు, మండల యూత్ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్, మాజీ సర్పంచ్ సిడెం భీమ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

- పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం
- పొలాస, తాటిపల్లిలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ వసంత, సంజయ్ సతీమణి రాధిక

జగిత్యాల రూరల్, నవంబర్ 14: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధిక అన్నారు. మంగళవారం పొలాస, తాటిపల్లి గ్రామాల్లో వారు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సంజయ్ కుమార్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటెయ్యాలని విన్నవించారు. అనంతరం తాటిపల్లి గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్, రూరల్, అర్బన్ మండలాల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సురేందర్ రావు, ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు, సర్పంచ్ నరేశ్, మోతె గ్రామ సర్పంచ్ స్వప్న రాజేశ్వర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు జావిద్, గ్రామశాఖ అధ్యక్షుడు రాంశంకర్, ఏఎంసీ డైరెక్టర్ సురేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్ : తాటిపల్లిలో బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్

సంజయ్ కుమార్‌కు మద్దతుగా ప్రచారం

రాయికల్, నవంబర్ 14: పట్టణంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కుమార్‌కు మద్దతుగా మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఆయా వార్డుల్లో, గ్రామాల్లో కౌన్సిలర్లు, నాయకులు ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, ఎంపీపీ సంధ్యారాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, కౌన్సిలర్లు, గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన ఇటిక్యాల వార్డు మెంబర్

రాయికల్, నవంబర్ 14: ఇటిక్యాల గ్రామ 10వ వార్డు మెంబర్ అంకతి శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంగళవారం జగిత్యాలలో సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వార్డు మెంబర్‌కు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు స్వామిరెడ్డి, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, నాయకులు కనకయ్య పాల్గొన్నారు.

సారంగాపూర్, బీర్‌పూర్‌లో ప్రచారం

సారంగాపూర్, నవంబర్ 14: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాలు నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి సంజయ్ కుమార్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ : కరపత్రం అందిస్తున్న నాయకులు

సారంగాపూర్: పోచంపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు

సంజయ్ కుమార్‌కు చిన్నారి రూ.1.116 విరాళం

సారంగాపూర్: నగదు అందిస్తున్న చిన్నారి

సారంగాపూర్, నవంబర్ 14: నాయకపుగూడెంలో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎన్నికల ఖర్చు కింద గూడెంకు చెందిన బత్తిని సంతోష్ కూతురు ఇందుశ్రీ తన హుండీలో పొదుపు చేసిన డబ్బుల నుంచి రూ.1,116 అందజేసింది. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ కుమార్ సంతోష్‌ను, చిన్నారిని అభినందించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల సందర్శన

మోరపెల్లిలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న సహకార సంఘ అధ్యక్షుడు

జగిత్యాల రూరల్, నవంబర్ 14: జగిత్యాల ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మోరపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. రైతులు ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, తాలు, తప్ప లేకుండా కేంద్రంలోని ప్యాడీ క్లీనర్ ద్వారా జల్లెడ పట్టించాలని అన్నారు. కార్యక్రమంలో ఎడమల భీమారెడ్డి, కుర్మ తిరుపతి రెడ్డి, కాలగిరి తిరుపతి రెడ్డి, రైతులు, సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి వృద్ధుడు మృతి

రాయికల్, నవంబర్ 14: అల్లీపూర్ గ్రామానికి చెందిన జోగుల బాలయ్య (56)ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి మృతి చెందినట్లు రాయికల్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన బాలయ్య సోమవారం అల్లీపూర్ పక్కనే ఉన్న శ్రీరాంనగర్ గ్రామం లోని ఐకేపీ సెంటర్‌లో గల చెట్టు పైకి ఎక్కి కొమ్మలను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి చెట్టు పైనుంచి కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయా లు కావడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య జోగు లపుష్పలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

పిల్లల హక్కులను కాలరాస్తే చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్

జగిత్యాల రూరల్, నవంబర్ 14: పిల్లల హక్కులను ఎవరైనా కాలరాస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మైనార్టీ వెల్ఫేర్ స్కూల్లో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎవరైనా పిల్లలను వేధిస్తే హెల్ప్ లైన్ నంబర్ 108కు ఫోన్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధఅంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీశ్, సీడీపీవో వీరలక్ష్మి, కో ఆర్డినేటర్ శ్రావన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌పై అభిమానం

కుమ్మరికుంట నుంచి ధర్మపురి వరకు పాదయాత్ర

మంత్రి గెలువాలని ధర్మపురి నర్సన్నకు ముడుపు



పాదయాత్ర చేసిన వారికి స్వాగతం పలికిన సత్తెమ్మ, నందిని

ధర్మపురి, నవంబర్ 14: ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వగ్రామమైన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన దాదాపు 20 మంది యువకులు మంత్రి ఈశ్వర్‌పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. మంగళవారం ఉదయం కుమ్మరికుంట నుంచి పాదయాత్రగా దాదాపు 50 కిలోమీటర్ల దూరం గల ధర్మపురికి బయలుదేరి రాత్రి వరకు చేరుకున్నారు. ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారిని దర్శించుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలువాలని కాంక్షిస్తూ స్వామివారికి ముడుపు కట్టారు. అయితే ధర్మపురికి చేరుకున్న యువకులకు ధర్మపురిలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, దేవస్థానం రెనోవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, సురేందర్ మంత్రి ఈశ్వర్ కూతురు నందిని తదితరులు ఘన స్వాగతం పలికారు.